# బుచ్చమ్మ భూలోకయాత్ర!

ఆదూరి సావిత్రి



"ఎవరండీ లోపల? కాస్త తలుపు తెరుస్తారూ?" కిటికీలోనుంచి లోపలికి తొంగిచూస్తూ అన్నదో కంఠం.

మేలిముసుగు చాటున మొనాలిసాలావున్న ఆ కంఠం తాలూకు అపురూప లావణ్యాన్ని ముగ్ధురాలై చూసి తలుపుతెరిచింది అనసూయ.

తెల్లని నైను పంచె కట్టుకుని, తలనిండా ముసుగు లాక్కుని వున్న ఆ యువతి అనసూయను చూస్తూ "లోపలికి రావచ్చా?" అన్నది.

"రండి రండి" అంటూ అడ్డు తప్పుకుని ఆహ్వానించింది అనసూయ. "కూర్చోండి" అంటూ కుర్చీ చూపించింది.

"కింద చతికిలపడతాలేమ్మా. నాకు కుర్చీ లెందుకు. వెధవ ముండాదాన్ని."

"ఇంతకీ మీ రెవరు? కిందమాత్రం కూచోకండి. కుర్చీలో నే కూర్చోండి."

"నాపేరు బుచ్చమ్మ."

"అంటే...... గిరీశంగారు ప్రేమించింది మిమ్మల్నేనా?"

"ఏం ప్రేమోలేమ్మా! ఊరుకో! ఎవరైనా వింటే బాగోదు. ఆయనంతే. అలాగే మాటాడతారు" సిగ్గు దొంతరలమధ్య మనోహరంగా మెరుస్తున్న మొహాన్ని కిందికి దించుకుంటూ అన్నది బుచ్చమ్మ.

"మీరు చాలా అందంగా వున్నారు. కానీ.... ఆ నైను పంచేమిటి? ఏం బాగోలేదు. నా దో వాయిల్ చీరిస్తాను. కట్టుకోండి. మీరు మా యింటికి రావటం నాకు చాలా సంతోషాన్ని కలిగిస్తోంది" బీరువాలోనుంచి శుభ్రంగా వుతికి గంజిపెట్టిన యిస్త్రీ లేపాక్షి ప్రింటు చీరను తీసి బుచ్చమ్మ కందిస్తూ అన్నది అనసూయ.

"అమ్మయ్యో! రంగు వాయిలు చీరలే! ఒద్దొద్దు."

"ఎందుకంత భయం? ఇప్పుడు రోజులు మారాయి. ఇంత చిన్నతనంలో మొగుడుపోతే...... వీలయితే పునర్వివాహాలుకూడా చేసుకుంటున్నారు. పూర్వంలాగా పదేళ్ళకే పెళ్ళి చెయ్యటం, పెళ్ళయిన పదిరోజులకే ఆ మొగుడు చచ్చూరుకుంటే, ఎప్పుడెప్పుడా అని చూస్తున్నట్టు ఆ పిల్లమీద రాళ్ళసుల్లాపడి, బుర్ర గొరిగి నైనుపంచె చుట్టబెట్టటం లాంటి చవట ఆచారా లిప్పుడులేవు. పూర్తిగా అభివృద్ధి చెందకపోయినా......అప్పటంత ఛాందస భావాలిప్పుడులేవు."

"ఆయనా అదే చెప్పారు."

"ఆయ నెవరు?"

"అదే..... గి....రీ......శం గారు!"

"ఓహ్ ఆయనా? సరే, ముందు చీర మార్చుకోండి మీరు. లేకపోతే నేను మీతో మాట్లాడను."

"అయ్యో, అలా అనకమ్మా! ఇటుతే."

తనే కుచ్చెళ్ళు పెట్టి పొందికగా చీరకట్టింది అనసూయ.

"ఇప్పుడు చూసుకోండి అద్దంలో ఎంత బావున్నారో?" అన్నది నవ్వుతూ.

బుచ్చమ్మ కూడా తన ప్రతిబింబాన్ని చూసుకుని థ్రిల్లింగ్‌గా ఫీలవుతూ నవ్వింది.

"రండి భోజనం చేద్దురుగాని" అన్నది అనసూయ.

"భోజనమా! వద్దులే. అరటిపళ్ళున్నాయి. అవి తింటాను."

"మ్హరేం పర్లేదులెండి. మేముకూడా మీ యింటి పార్టీవాళ్ళమే. మా నాన్నగారిపేరు తిప్పావధాన్లు."

"ఏవిటీ!"

"మరే ఎలాంటి శంకలూ పెట్టుకోకండి."

"మీ అమ్మా, నాన్నగారూ ఏరి?"

"అన్నం తిన్నాక చెపుతాలెండి."

"సరే! ఏం వొండేవు?"

"బంగాళాదుంప వేపుడు, సాంబా రు."

"కూరలో ఉల్లిపాయ వేశావా? సాంబారేమిటి? మడిగా చేశావా?"

"ఉల్లిపాయలేశాను. సాంబారంటే.... కాస్త అటూ యిటూగా మన ఉల్లిపాయల పప్పుచారు లాంటిదే. మడి అంటే? స్నానంచేసే వండాను."

"నేను ఉల్లిపాయ తిననమ్మా. మైలగా వండిన అన్నం కూడా తినకూడదు."

"అయ్యో! ఇప్పుడెలా? పన్నెండయింది."

"మరేం పర్లేదులేమ్మా! ఎలాగా పొద్దు తిరిగాకే నేను భోజనంచేసేది. తలమీద రెండు చెంబుల నీళ్ళు గుమ్మరించుకొచ్చి కాస్త అన్నం వుడకేసుకుంటాలే. ఆ చేత్తోనే కాస్త కందిపచ్చడి రుబ్బి, ఇంగువ, పోపేసి చారు పడేస్తాను. గంటలో అయిపోతుంది."

"అలాగే కానివ్వండి."

* * *

భోజనాలయ్యాక వచ్చి తన పక్కనే పడుకున్న అనసూయను చూస్తూ "ఇప్పుడు చెప్పు. మీ వాళ్ళెక్కడికెళ్ళారు?" అన్నది బుచ్చమ్మ.

"నాకు పెళ్ళి సంబంధం చూడటానికి." నిర్లిప్తంగా అన్నది అనసూయ.

"ఏమిషీ! నీ కింకాపెళ్ళికాలేదూ?"

"లేదు!"

"అదేమిటి! నీ కిన్నేళ్ళు?" అనసూయలాగా 'షీ'బదులు 'టీ'పెట్టి మాట్లాడుతూ అన్నది బుచ్చమ్మ.

"దాదాపు ముప్పయ్యేళ్ళు. ఇలా యింకో

అయిదారేళ్ళు గడిస్తే..... యిహ నేను కూడా మీలాగే ఏ కాటికి కాళ్ళు చాపుకున్నవాడినో చేసుకోవాలి."

"అలా ఎందుకు జరుగుతుంది? ఇప్పుడు కన్యాశుల్కాలు లేవటగా? మరి అలాంటప్పుడు ఆడపిల్ల తన వయసుకు సరిపోయేవాడిని చేసుకోటానికి ఏమిటి అభ్యంతరం?"

"ఆ రోజుల్లో 'కన్యాశుల్కం' అనే రాక్షసి మీ లాంటి ఆడపిల్లల పీకే నొక్కేస్తే..... ఈనాడు 'వరకట్నం' అనే పిశాచం మా గొంతులు నొక్కేస్తోంది....



అప్పుడు ఆడపిల్లల తల్లిదండ్రులు తమ క అమ్ముకుని పేదరికంనుంచి బయటపడే ప్ర త్నంలో అభం శుభం తెలియని పసిపిల్లల్ని ముసలి భాగ్యవంతుడికో అమ్ముకుని వ జీవితాలని నాశనంచేసేవారు. ఇప్పుడు ఆ పాత్ర మగపిల్లల తల్లిదండ్రులు తమ కొడుకు మార్కెట్‌లో పెట్టి వేలం వేస్తున్నారు. ఎం ఎక్కువ ధరకు అమ్ముకుంటే అంత గొప్పగా ఫీలవుతున్నారు. విపరీతమైన ధర పెట్టి కొనుకున్న అమ్మాయికి తమ కొడుకులు పెంపుడు కుక్కల్లా మారినా వాళ్ళు కించపడటంలేదు.

కన్యాశుల్కం వెనుక అవసరము, స్వార్థమూ ప్రధానపాత్రవహిస్తే.... వర విక్రయం వెనుక కేవలం స్వార్థమే గూడుకట్టుకునివుంటోంది.

ఆడదాని వివాహ విషయంలో ఆనాడూ ఈనాడూ పురుషాధిక్యతే చోటుచేసుకుని వున్నది.

ఎలా అంటే.... మూడు కాళ్ళ ముదుసలి కూడా తన దగ్గర డబ్బుంటే అందమైన, అమాయకురాలైన ఒక పసితనం వీడని అమ్మాయిని కొనుక్కొని దర్జాగా తన భార్యగా చేసుకునేవాడు.

వరకట్నం వచ్చినా కూడా యిలాంటి అవకాశం ఆడదానికి లేదు.

ఉండాలని నేను కోరుకోటంలేదు. కాకుల్ని కొట్టి గ్రద్దలకు వేసినా..... లేదూ.... గ్రద్దల్నికొట్టి కాకులకు వేసినా ఫలితం ఒక్కటే....

మీ కాలంలో ఆడపిల్ల తల్లి దండ్రుల స్వార్థానికి బలియై పసి వయసులోనే ఎవడో ఒకడికి యిల్లాలుగా మారిపోయి బ్రతుకును ముక్కలు చేసుకునేది.

ఈనాడు మగవాడిని కొనుక్కునే స్థోమతులేక ముప్పయ్యోపడిలో పడ్డా ఎవరికీ యిల్లాలు కాలేక నిస్సారమైన జీవితాన్ని గడుపుతోంది ఆడపిల్ల. ఎవడో ఒకడు భర్తగా లభిస్తే చాలనుకుంటోంది.

ఆడపిల్లకు అప్పుడూ యిప్పుడూ తప్పటంలేదీ అడ్జస్ట్‌మెంట్.

సగటు మధ్యతరగతి ఆడపిల్లల కన్నీటి వైవాహిక గాథ అప్పుడూ యిప్పుడూ ఒకే పల్లవితో వున్నది. మావాళ్ళు నాకోసం.... మగపిల్లాడున్న ప్రతి గడపా ఎక్కిదిగుతున్నారు.

నేను అందంగా వుంటాను. చదువుకున్నాను. నా యింటిని సక్రమంగా తీర్చిదిద్దుకోగల తెలివితేటలు, ఓర్పు నాకున్నాయి.

మగాడిని మెప్పించటానికి ఈ క్వాలిఫికేషన్స్ చాలవు. సాటి ఆడవాళ్ళయినా. మగాడి అక్క చెల్లెళ్ళు, తల్లులూ ఈ విషయంలో ససేమిరా రాజీపడరు. మగాడిని పడనివ్వరు.

ఆడపిల్లకు ఈ క్వాలిఫికేషన్సేవి లేకపోయినా పర్లేదు. వాళ్ళు కోరినంత కట్నమివ్వగల స్థోమ తొకటే వుంటేచాలు.... అదిలేని ఆడపిల్లల గతి అధోగతే!

సు

– ఇ

తో స్తూం

"అంతేనా

నిరుత్సాహంగా అ

"మార్పులేకేం? ఒ

బుర్ర గొరిగించుకో

కట్టనక్కర్లేదు.... రా

సరిపెట్టుకో నక్కర్లేద

మయిపోనక్కర్లేదు. ఇద

కాదూ?"

"ఏడిసినట్లుంది. ఎవడిక్కావా

సొచ్చిన ఆడపిల్ల వివాహ విషయం

వ్యథకూ గురికాకుండా తనకు తగిన ఒక మ

జీవితాన్ని ముడివేసుకుని, చిన్న పొదరిల్లు లా

సంసారాన్ని ఏర్పరుచుకుని సుఖశాంతలతో జీవితాన్ని గడపగలగటం కావాలి. ఈ వరకట్నాలు, కన్యాశుల్కాలూ నసించిపోవాలి. కొనుక్కోటాలు, అమ్ముకోటాలూ అంతరించిపోవాలి.

ఇన్ని సంవత్సరాలు గడిచింది. ఈమాత్రమయినా మీరు సాధించి వుండలేకపోతారా అనుకున్నాను. ఆ రోజుల్లో ఎటూ సుఖపడలేక, ఒక పశువులాగా జీవితం గడిపాను. ఇప్పుడు మళ్ళీ మీమధ్యన పుట్టి..... ఈసారయినా నిండయిన జీవితం గడపాలనే ఆశతో......" పేలవమయిన కంఠంతో అన్నది బుచ్చమ్మ. ఆమెముఖంలో ఆశాభంగం కొట్టొచ్చినట్టు కనపడుతోంది.

"ఒద్దొద్దు. అలాంటి పిచ్చికోరికలు కోరుకోకండి. నన్ను చూస్తున్నారుగా? ఇక్కడి పరిస్థితులు తెలుసుకున్నాక కూడా మీలో ఆ కోరిక మిగిలివుందా? నామాటవిని, హాయిగా..... మీ రిప్పుడెక్కడి నుంచి వచ్చారో అక్కడికేవెళ్ళిపొండి.

అప్పటికీ యిప్పటికీ ఆడదాని విషయంలో మేం సాధించిన ప్రగతి ఏమీలేదు. మీకన్నా దయనీయమైన చరిత్రలుమావి....." తడి కళ్ళతో అన్నది అనసూయ.

మలినమైన ముఖంతో నిశ్శబ్దంగా అక్కడినుంచి కదిలి వెళ్ళిపోయింది బుచ్చమ్మ! ☐